పదిలో విద్యార్థుల ప్రతిభ

- పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

ఏలేశ్వరం: రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల విద్యార్థులు 82.63 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 898 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 742 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 686 మంది విద్యార్థులకు గాను 535 మంది ఉత్తీర్ణత సాధించగా 78 శాతం, ప్రైవేట్ పాఠశాలల్లో 212 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 207 మంది ఉత్తీర్ణత సాధించగా 98 శాతం వచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్కే వహీదా 584 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాలకు చెందిన జి.లాస్య 578 మార్కులతో ద్వితీయస్థానం, సీహెచ్ శ్రీకృష్ణ 575 మార్కులతో తృతీయస్థానం సాధించారు.

రౌతులపూడి మండలంలో 94.76శాతం

రౌతులపూడి: మండలంలో ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, ఒక ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి ఈ ఏడాది మొత్తం 496 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 470 మంది విద్యార్థులు (94.76శాతం)ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ-2 గాడి కొండబాబు తెలిపారు. ములగపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మంతిని రేష్మ 585 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదే పాఠశాలలో చదువుతున్న అంకంరెడ్డి మంజు సుప్రియ 581 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన అమ్మాయిలను ఎంఈఓ గాడి కొండబాబు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

తుని మండలంలో 87.38 శాతం

తుని రూరల్: తుని మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 87.38 శాతం మంది విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈఓ పరవాడ గీతాదేవి తెలిపారు. సోమవారం వెలువడి ఫలితాల్లో 2258 మంది విద్యార్థులకు 1934 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ఎ.యశస్వీ 572 మార్కులు, ఎ.బండారు శ్రావణి 569 మార్కులు, కె.భాగ్యలక్ష్మి 569 మార్కులు సాధించారు. లోవ కొత్తూరు అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు చెందిన పి.చందు, 565 మార్కులు, ఎస్.చందు 555 మార్కులు సాధించారు. కేజీబీవీకి చెందిన ఎ.రాజీవ్ 547 మార్కులు సాధించింది.

కోటనందూరు మండలంలో 82 శాతం

కోటనందూరు: పది పరీక్షా ఫలితాల్లో 82 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ఏవీఎస్ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు మీడియంల నుంచి 421 మంది హాజరు కాగా 347 (82.42 శాతం) విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. శ్రీసాయి విద్యానికేతన్ విద్యార్థిని అల్లం వినయ్‌నందిని 569 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా అల్లిపూడి కేజీబీవీ విద్యార్థిని జుత్తాడ తేజశ్రీ 559 మార్కులతో రెండో స్థానం సాధించింది. మండల టాపర్లను ఎంఈఓ శ్రీనివాస్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

మెరిసిన కేజీబీవీ విద్యార్థినులు

పది ఫలితాల్లో అల్లిపూడి కేజీబీవీ విద్యార్థినులు 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజేశ్వరి తెలిపారు. పాఠశాల నుంచి 40 మంది పరీక్ష రాయగా 35 మంది(88 శాతం) ఉత్తీర్ణత సాధించారన్నారు. విద్యార్థినులకు ప్రిన్సిపాల్ రాజేశ్వరి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు.



అల్లిపూడిలో కేజీబీవీ విద్యార్థినులకు స్వీట్లు తినిపించి అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజేశ్వరి

ప్రత్తిపాడు మండలంలో 78 శాతం

ప్రత్తిపాడు: పదో తరగతి ఫలితాల్లో ప్రత్తిపాడు మండలం 78 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండలంలోని ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల నుంచి 826 మంది పరీక్షలకు హాజరు కాగా 673 మంది ఉత్తీర్ణులైనట్టు మండల విద్యాశాఖాధికారి వి.రాజబాబు తెలిపారు. మండలంలోని ధర్మవరం హైస్కూల్ 88 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో ఉండగా గజ్జనపూడి హైస్కూల్ 84 శాతం ఉత్తీర్ణతలో ద్వితీయ స్థానంలో నిలిచింది.

మండలం ఫస్ట్ అరిగి భాస్కర్

పది పరీక్షలో ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అరిగి భాస్కర్‌కు 600 మార్కులకు గానూ 579 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. ధర్మవరం ఉన్నత పాఠశాల విద్యార్థి రాయి వీర గంగా నాగేంద్ర వెంకటకృష్ణ 570 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు.

590 మార్కులతో చంద్రమోహన్‌కు జిల్లాలో ద్వితీయ స్థానం



తుని రూరల్: పదో తరగతి ఫలితాల్లో 590 మార్కులతో తమ పాఠశాల విద్యార్థి ఉండా చంద్రమోహన్ జిల్లాలో ద్వితీయ, మండలంలో ప్రథమ స్థానాన్ని కైవశం చేసుకున్నాడని కేఓ.మల్లవరం జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం కెవీ.సీతారామయ్య (భగవాన్) తెలిపారు. 46 మంది పరీక్షలకు హాజరు కాగా 39 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు.

తొండంగి మండలంలో 76.5 శాతం

తొండంగి: మండలంలోని ఈ ఏడాది టెన్త్ పరీక్షలో 76.5 శాతం మంది ఉతీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా తొండంగి, అద్దరిపేట, దానవాయిపేట, బెండపూడి, ఏ.కొత్తపల్లి, కొమ్మనాపల్లి, పి.ఇ.చిన్నాయపాలెం, పైడికొండ, పెరుమాళ్లపురం(గడ్డిపేట), రావికంపాడు, ఎ.వి.నగరం తోపాటు వాకదారిపేట కేజీబీవీతో కలిపి 12 హైస్కూళ్లు ఉన్నాయి. ఈ ఏడాది మార్చిలో జరిగిన టెన్త్ పరీక్షలకు 502 మంది బాలురు, 542 మంది బాలికలు హాజరుకాగా బాలురు 369 మంది(73 శాతం), బాలికలు 430 మంది(79 శాతం) ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో షేక్‌బాబ్జి తెలిపారు. మండల వ్యాప్తంగా 1044 మంది విద్యార్థులకు 799 మంది(76.5 శాతం) ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పైడికొండ హైస్కూలు విద్యార్థిని నర్సే కామేశ్వరి 577 మార్కులతో ప్రథమ స్థానంలోనూ, బెండపూడి హైస్కూలు విద్యార్థులు డి.సత్యనాగు 576 మార్కులతోనూ, పి.దీపిక 575 మార్కులతోనూ ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారన్నారు. కొత్తపెరుమాళ్లపురం హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని బి.శిరీష 572 మార్కులతో నాలుగో స్థానం సాధించిందన్నారు.

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన

శంఖవరం: మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచారని ఎంఈఓ ఎస్‌వీ రమణ అన్నారు. సోమవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 748 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 635 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 85 శాతం మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు.

ట్రిపుల్ ఐటీ లక్ష్యం



నేను ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నందుకు గర్వపడుతున్నాను. హెచ్ఎం, రంగారావు పర్యవేక్షణలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పదో తరగతిలో 592 మార్కులు సాధించానంటే ఉపాధ్యాయుల ప్రోత్సాహమే కారణం. నా సందేహాలన్నీ నివృత్తి చేసేవారు. ఐఎఫ్‌పీ ప్యానల్ ద్వారా ఆన్‌లైన్‌లో విజువల్‌గా చూపించి వివరించేవారు. నా కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రైవేట్ పాఠశాల జోలికి వెళ్లలేదు. ట్రిపుల్ ఐటీలో సీట్ సాధించి మంచి ఇంజినీర్ కావాలన్నది నాలక్ష్యం.నా తమ్ముడిని బాగా చదివించాలి. అమ్మను బాగా చూసుకోవాలి అదే తపన.

– బి.జ్యోతికదేవి అపూర్వ రమ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జగ్గంపేట

జగ్గంపేట మండలంలో టాపర్ రమ్య

జగ్గంపేట: పదోతరగతి పరీక్షా పలితాల్లో జగ్గంపేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బాకూరి జ్యోతికదేవి అపురూప రమ్య మండలంలోనే టాపర్‌గా నిలిచింది. రమ్య 592 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన జి.యామని 567 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానంలో నిలిచింది. జగ్గంపేట మండలం నుంచి 1221 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 968మంది ఉత్తీర్ణత సాధించినట్టు మండల విద్యాశాఖాధికారి స్వామి వివరించారు.

పదిలో మెరిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

కిర్లంపూడి: మండలంలోపది పరీక్షల్లో వీరవరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి దంతా సూర్యతేజ 586 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. తామరాడలో యల్లపు విద్యాలక్ష్మి 584 ద్వితీయ స్థానం, ఎస్‌కేఆర్ఎస్ఆర్‌పీలో శరకణం జెవీవీఎస్‌పీ సాయిశ్రీ 575 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలించింది.

గోకవరంలో 69 శాతం ఉత్తీర్ణత

గోకవరం: పదో తరగతి పరీక్షల్లో గోకవరం మండలంలో 69 శాతం ఉత్తీర్ణత సాధించారు. 854 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 588 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 583 మార్కులతో మండల ప్రథమ స్థానాన్ని కొత్తపల్లిలోని ఆదర్శ పాఠశాలకు చెందిన కె.సరయు, ప్రభుత్వ పాఠశాలల్లో భూపతిపాలెం గురుకుల పాఠశాలకు చెందిన ఉంగరాల రాజేష్ 571 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు.



సరయు



అపురూప రమ్య



కొండ రామకృష్ణ శ్రీగణేష్



చెక్కపల్లి అభినవ చరణ్



మంతిన రేష్మ



అంకంరెడ్డి మంజు సుప్రియ



ఎ.యశస్వీ



కె.భాగ్యలక్ష్మి



బండారు శ్రావణి



డి.ఆర్.యోగేశ్వరి



దంతా సూర్యతేజ



ఎ.రాజీవ్



అల్లం వినయ్‌నందిని



జుత్తాడ తేజశ్రీ



అరిగి భాస్కర్



రాయి వీజీఎన్ వెంకట కృష్ణ



నర్సేకామేశ్వరి



డి.సత్యనాగు



పి.దీపిక

క్లుప్తంగా

జగన్ అంటే అంతులేని అభిమానం

- అరచేతితో హారతి ఇచ్చిన యువతి
- హారతి అందుకుంటూనే వారించిన సీఎం జగన్



బెహరా లక్ష్మీప్రసన్న



కాలిన చేతికి కట్టు

ప్రత్తిపాడు: జిల్లాలో ఇటీవల జరిగిన 'మేమంతా సిద్ధం' సభలో ఓ యువతి అరచేతిలో హారతి వెలిగించి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఇచ్చి, అంతులేని అభిమానం చూపింది. జిల్లాలోని ప్రత్తిపాడుకు చెందిన బెహరా లక్ష్మీప్రసన్నకు ఆది నుంచీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే అంతులేని అభిమానం. జిల్లాలో ఆయన సభ ఎక్కడ జరిగినా హాజరవుతోంది. ఆయనపై ఉన్న అభిమానంతోనే సిద్ధం సభలో చేతిలో కర్పూరంతో హారతిచ్చానని, హారతి అందుకుంటూనే చేయి కాలుతుందంటూ జగనన్న తనను వారించారని లక్ష్మీప్రసన్న చెప్పింది. హారతి వెలిగించిన క్రమంలో తన చేయి కాలిందని, కానీ విజయం కలగాలంటూ అన్నకు హారతి ఇచ్చానన్న సంతృప్తే తనకు మిక్కిలి ఆనందాన్నిచ్చిందని ఆమె చెప్పింది.

రేపు మంత్రి నామినేషన్‌కు తరలిరండి



కోటనందూరులో మంత్రి రాజా నామినేషన్‌కు తరలిరావాలని కోరుతున్న వెలగా కృష్ణాజీ

కోటనందూరు: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖామంత్రి, తుని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దాడిశెట్టి రాజా నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలని తుని ఏఎంసీ వైస్‌చైర్మన్ వెలగా వెంకటకృష్ణాజీ విజ్ఞప్తి చేశారు. సోమవారం కోటనందూరులో ఆ మేరకు వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి పలువురిని స్వయంగా కలిసి అభ్యర్థించారు. నామినేషన్ ప్రక్రియ బుధవారం ఉదయం 8 గంటలకు ఎస్ అన్నవరంలో ప్రారంభమై కొత్తపేటలో వినాయక ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, బాలాజీ కాంప్లెక్స్, గొల్లప్పరావుసెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని 10.45 గంటలకు నామినేషన్ సమర్పిస్తారన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన



కోటనందూరులో బైక్‌ర్యాలీ చేస్తున్న అధికారులు

కోటనందూరు: ఓటు హక్కు వినియోగంపై అధికారులు అవగాహన కల్పించారు. సోమవారం స్థానిక బస్టాండు సెంటర్లో బైక్ ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు ఉపయోగాలను వివరించారు. ఈ బైక్ ర్యాలీని ఎంపీడీఓ జయమాధవి, పంచాయతీ విస్తరణాధికారి జి.అరుణ్‌కుమార్ ప్రారంభించారు. ఓటర్లంతా పవిత్రమైన ఓటు హక్కును ప్రలోభాలకు లొంగకుండా సమాజ హితం కోసం వినియోగించాలని సూచించారు. ప్రశాంత ఎన్నికలకు ప్రజలంతా సహకరించాలని అధికారులు కోరారు.

లిబరేషన్ అభ్యర్థి ఏగుపాటి నామినేషన్

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు నియోజకవర్గ సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ అభ్యర్థిగా ఏగుపాటి అర్జునరావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. పది మంది పార్టీ కార్యకర్తలు అర్జునరావు అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. దీంతో ప్రత్తిపాడు సిగ్మెంట్‌కు రెండు నామినేషన్లు దాఖలైనట్టు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.శ్రీనివాసరావు తెలిపారు.

టెన్త్ విద్యార్థినికి సత్కారం



విద్యార్థిని చక్రధరణిని సత్కరిస్తున్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

ఏలేశ్వరం: ఈఏడాది టెన్త్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన అప్పికొండ చక్రధరణిని పెద్దనాపల్లి గ్రామంలో సోమవారం సత్కరించారు. గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన చక్రధరణి టెన్త్‌లో 579 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. దీంతో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చేతులమీదుగా చక్రధరణికి శాలువా కప్పి బహుమతి అందజేశారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉమ్మిడి వెంకట్రావు

ప్రత్తిపాడు రూరల్: బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడుగా ఉమ్మిడి వెంకట్రావును నియమించినట్టు ఆ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రాంకుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని ఒమ్మంగిలో బీజేపీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో ఉపాధ్యక్షుడిని నియమించారని తెలిపారు.

సీఎం జగన్‌ను మళ్లీ గెలిపించండి

తుని రూరల్: మహిళల అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని, రోడ్లు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజాను మరోసారి గెలిపించాలని మంత్రి దాడిశెట్టి సతీమణి దాడిశెట్టి లక్ష్మీచైతన్య కోరారు. సోమవారం ఎస్.అన్నవరంలో మున్సిపల్ చైర్మన్ ఏలూరి సుధారాణి, జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలతతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళల సంక్షేమం, ఆర్థిక పురోభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ పని చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపించుకుందామన్నారు. వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పోతుల లక్ష్మణ్, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు కీర్తి బాలకృష్ణ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంటా చక్రరావు, ఏలేరు ప్రాజెక్టు అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ తోలాడ శైలజ పార్వతి, నాయకులు కుసునం దొరబాబు, వంగలపూడి వాసు, వంగలపూడి కృష్ణారావు, వంగలపూడి మహేష్, శిల్పరశెట్టి జగన్‌మోహన్, పాల్గొన్నారు.



ఎస్.అన్నవరంలో ప్రచారం చేస్తున్న మంత్రి సతీమణి లక్ష్మీ చైతన్య, చైర్మన్ సుధారాణి, జెడ్పీ వైస్ చైర్మన్ పద్మలత

జగనన్న ప్రభుత్వానికి అండగా నిలవండి

- అసెంబ్లీ అభ్యర్థి తోట నరసింహం కోడలు శ్రీనిధి
- మల్లేపల్లిలో ఎన్నికల ప్రచారం

గండేపల్లి: ఇప్పటి వరకూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మనకు అండగా నిలిచిందని, ఇప్పుడు జగనన్న ప్రభుత్వానికి మనమందరం తోడుగా ఉందామని అసెంబ్లీ అభ్యర్థి తోట నరసింహం కోడలు శ్రీనిధి పేర్కొన్నారు. మల్లేపల్లిలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామన్నారు. ఈమె వెంట ఎంపీపీ చలగళ్ల దొరబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, డీసీఎంఎస్ మాజీ డైరక్టర్ రామకుర్తి మూర్తి, మాజీ జెడ్పీటీసీ బిట్రా గిరిబాబు, పార్టీ నేతలు సానిపిని తారకం, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.



మల్లేపల్లి ప్రచారంలో భాగంగా అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తోట శ్రీనిధి, ఎంపీపీ దొరబాబు

పార్టీ విజయానికి సమాయత్తం కండి

జగ్గంపేట: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలలో వైఎస్సార్ సీపీ విజయానికి ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవడానికి క్రైస్తవ సంఘాలను సమాయత్తం చేయాలని పార్టీ పెద్దలు సూచించారని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జాన్‌వెస్లీ తెలిపారు. జగ్గంపేటలో సోమవారం ఆయన మాట్లాడుతూ తాడేపల్లిలో ఈరోజు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని, పార్టీ జనరల్ సెక్రటరీ ఎల్.అప్పిరెడ్డిని కలిసినట్టు తెలిపారు. క్రైస్తవులకు ప్రభుత్వం చేసిన మేలును వివరించి వారి సంపూర్ణ మద్దతు పార్టీ అందేలా కృషి చేయాలని అన్నారు. ఉభయగోదావరి జిల్లాలలో క్రైస్తవులందరూ సమావేశం కావాలని వారు సూచించినట్లు జాన్ వెస్లీ తెలిపారు.

దివ్య నామినేషన్

తుని: టీడీపీ తరపున యనమల దివ్య నామినేషన్ దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి కెవి.రామలక్ష్మి తెలిపారు. తుని మండలం రాజులకొత్తూరు టీడీపీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి తుని తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని మూడు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్వో రామలక్ష్మికి అందజేశారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక

తుని: ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనకు ఇతర పార్టీలకు చెందిన నాయకులు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని మండలం ఎస్.అన్నవరం క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం తుని మండలం టి.తిమ్మాపురానికి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు జువ్వల వెంకట లక్ష్మి, జువ్వల సూర్యారావు ఆధ్వర్యంలో పలువురు వైఎస్సార్ సీపీలో చేరారు. తుని పట్టణం 27వ వార్డుకు చెందిన కర్రి నూకరాజు, చిట్టిబాబు, కె.రంగనాయకులు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మంత్రి రాజా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో జువ్వల కన్నారావు, వీరబాబు, ఆంజి, ప్రవీణ్, మణికుమార్, అనిల్, అప్పలరాజు పాల్గొన్నారు.



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులు, కార్యకర్తలతో మంత్రి దాడిశెట్టి రాజా

మహిళల పక్షపాతి వైఎస్సార్ సీపీ

ఏలేశ్వరం: మర్రివీడు గ్రామంలో సోమవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సతీమణి వెంకటలక్ష్మి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళల పక్షపాతిగా నిరూపించుకుందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందామన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మర్రివీడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వరుపుల వెంకటలక్ష్మి

బలవంతపు చేరికలతో బలోపేతం చేయలేరు

గోకవరం: బలవంతపు చేరికలతో టీడీపీని బలోపేతం చేయలేరని వైఎస్సార్ సీపీ నాయకుడు సుంకర వీరబాబు, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి, రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, మాజీ ఏఎంసీ డైరక్టర్ అక్షింతల రాజా అన్నారు. గోకవరంలో వైఎస్సార్ సీపీ నాయకురాలు, ఎనిమిదో వార్డు సభ్యురాలు చక్కిడాల వీరలక్ష్మికి శుక్రవారం జగ్గంపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జ్యోతుల నెహ్రూ కండువా వేశారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం ఆమెకు వైఎస్సార్ సీపీ కండువా వేసి పార్టీలోకి తిరిగి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యురాలు వీరలక్ష్మీ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ తమ ప్రాంతానికి రావడంతో చూడటానికి వెళ్లానని, ఇంతలోనే తనకు టిడిపి కండువా వేశారన్నారు. తాను ఎల్లప్పుడూ వైఎస్సార్ సీపీ అభిమానినని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ వీర్ల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యుడు బొడ్డపాటి వీరచంద్రం తదితరులు పాల్గొన్నారు.



వార్డు సభ్యురాలు చక్కిడాల వీరలక్ష్మికి పార్టీ కండువా వేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఘనంగా సీపీఐ (ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం

ఏలేశ్వరం: సీపీఐ(ఎంఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ(ఎంఎల్) వినోద్‌మిశ్రా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కొశిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో చారుమజుందార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎంఎల్)పార్టీ బలోపేతం చేసేందుకు చారుమజుందార్ వంటి కామ్రేడ్‌లు అనేక పోరాటాలు చేశారన్నారు. కామ్రేడ్ పోరాటాల ఫలితంగా అనేకమంది పేదలు లబ్ధి పొందారన్నారు. చారుమజుందార్ జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పిల్లా కాంతం, గుమ్మడి పాదాలమ్మ, కందుల వరలక్ష్మి, సుబ్బారావు, లక్ష్మి, వరలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కార్యాలయం వద్ద సోమవారం లిబరేషన్ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు బుగత బంగార్రాజు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1969లో భారత సమాజంలో పేదల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు పార్టీ ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు, పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు గొడుగు సత్యనారాయణ, రేచుకట్ల సింహాచలం, కె.జనార్దన్, మానుకొండ లచ్చబాబు, కాకర రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో చారుమంజుదార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వినోద్‌మిశ్రా పార్టీశ్రేణులు